# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 15 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 15, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



# అంబరాన్నంటిన ఎంగిలిపూల సంబురం

- 'విరి'సి.. మురిసిన వాకిళ్లు
- ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు
- బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన వీధులు, కూడళ్లు
- సందడి చేసిన చిన్నాపెద్దలు
- ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో వేడుకలు ప్రారంభం

- లోపలి పేజీల్లో

పెత్రమాస నుంచి మొదలయ్యే పూలజాతర ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అట్టహాసంగా ప్రారంభమైంది. సంబురాల్లో తొలుత జరిగే ఎంగిలిపూల బతుకమ్మ శనివారం కన్నులపండువగా సాగింది. ఆయా జిల్లాల్లో తీరొక్క పూలతో ఇంటికో బతుకమ్మ బైలెల్లగా తెలంగాణ సంస్కృతి ఆవిష్కృతమైంది. మహిళలు గుంపులు గుంపులుగా తరలి రాగా వీధులు పూల వనాలయ్యాయి. బతుకమ్మలను దేవాలయ ప్రాంగణాల్లో ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చంద మామ... రెండు జాములాయే చందమామ అంటూ మహిళలు ఆడిపాడారు. బతుకమ్మకు పప్పు బెల్లం నైవేద్యంగా సమర్పించారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

---

## కొత్తగూడలో కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ

- బీఆర్‌ఎస్‌లో చేరిన రాంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి
- ఎమ్మెల్యే సీతక్క ద్వంద్వ వైఖరితో కాంగ్రెస్‌ను వీడినట్లు వెల్లడి

2లో



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి



## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- అంతర్ జిల్లాలో 2, ములుగు జిల్లాలో 5 చెక్‌పోస్టులు
- ఇప్పటికే 1,100 లీటర్ల లిక్కర్ సీజ్
- అనుమతి తీసుకుని ర్యాలీలు, సభలు నిర్వహించాలి
- నోడల్ అధికారులుగా ఓఎస్డీ, అదనపు ఎస్పీ
- 760 మంది రౌడీషీటర్లు, పాత నేరస్తుల బైండోవర్
- ములుగు ఎస్పీ గౌష్ ఆలం

2



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## అభివృద్ధి ప్రదాతకు ఘన స్వాగతం పలుకుదాం

జనగామలో లక్షమందితో 'ప్రజా ఆశీర్వాద సభ'

- ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి.. మంత్రి ఎర్రబెల్లి పిలుపు
- టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై దయాకర్‌రావు ఫైర్
- పైసలకు అమ్ముడుపోయే నువ్వెంత.. నీ బతుకెంత అని మండిపాటు

7లో

- జనగామలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్యతో కలిసి విలేకరుల సమావేశం
- హెలిప్యాడ్, సభ ఏర్పాట్ల పరిశీలన